55

# "త్రాసులో తూచగా"

## (18:3-17, 22-24)

బబులోను రాజైన బెల్షస్సరు తన అధిపతులలో వెయ్యి మందికి విందుచేశాడు.[1] విందు ముమ్మరంగా సాగుతున్నప్పుడు, యెరూషలేము దేవాలయమునుండి తేబడిన వెండి బంగారు పాత్రలను తెప్పించాడు. పవిత్రమైన పాత్రలలో ద్రాక్షారసము త్రాగుతూ, హెబ్రీయుల[2] దేవుని ఎక్కిరించే అపహాస్యపు నవ్వుతో విందుశాల ప్రతిధ్వనించి యుండవచ్చు. ఏదియెలాగున్నా, అరచేయి వచ్చి కన్పించి విందుశాల యొక్క గోడమీద, "మెనే,[3] మెనే టెకేల్,[4] ఉఫార్సీన్"[5] అని రాత రాయడంతో ఆ నవ్వు ఎండిపోయింది (దానియేలు 5:25).

ఆ మాటలకు మూడు అర్థాలున్నట్టు రాజుకు చెప్పబడింది: (1) దేవుడు అతని ప్రభుత్వాన్ని లెక్కించి చూచి దానిని ముగించాడు (25 వ.); (2) "ఆయన నిన్ను త్రాసులో తూచగా తక్కువగా కనబడితివి" (26 వ. KJV); (3) నీ రాజ్యము నీ యొద్దనుండి విభాగింపబడి మాదీయులకును పారసీకులకును ఇయ్యబడును (27 వ.). "ఆ రాత్రియందే కల్దీయుల రాజగు బెల్షస్సరు హతుడాయెను" (30 వ.). బబులోను పట్టణము మాదీయ పారసీకుల చేతుల్లో పడింది (31 వ.).

ప్రాచీన బబులోనుకు క్రొత్త నిబంధనలో సమధీటి రోమా పట్టణం, ప్రకటన గ్రంథంలో[6] అది "మహా బబులోను" అని పిలువబడింది. ప్రకటన 18లో, రోము యొక్క "గోడపైన చేతివ్రాత" కనబడుతుంది. "గ్రహించడానికి అతి తేలికైన అధ్యాయాలలో యిది ఒకటి"[7] అని Daniel Russell అన్నాడు. "బబులోను (అంటే, రోము) నాశనమౌతుంది" అనే సందేశం మాటి మాటికి చెప్పబడింది. పూర్తిగా ఈ అధ్యాయాన్ని తరువాత సర్వే చేస్తాం. అయితే ప్రస్తుతానికి, రోమును[8] గూర్చి లేఖన భాగం ఏమి చెప్తుందో ఆ విషయాలను పరిశీలించ గోరుతున్నాను. దేవుని న్యాయమనే త్రాసులో ఆ మహా పట్టణము తూచబడినప్పుడు, అది ఎందుకు తక్కువగా కన్పించింది? అది ఎందుకు లోపంగా కన్పించింది? ప్రతి పట్టణానికి, ప్రతి పౌరునికి 18వ అధ్యాయం పాఠాలను కలిగియుంది.

## సహజ శృంగారంగలది, కాని నశించునది

## (18:5, 7, 14, 16, 22, 23)

"సన్నపు నారబట్టలను ధూమ్రరక్తవర్ణపు వస్త్రములను ధరించుకొని, బంగారముతోను రత్నములతోను ముత్యములతోను అలంకరింపబడిన 'రాణికి' "[9] (7 వ., 16 వ.) రోము మన లేఖన భాగంలో పోల్చబడింది. దాని "తళ తళ మెరుపును, మైమరపించు సౌందర్యం" అనేవాటిని 14వ వచనం సూచించును (NEB). "రోము యొక్క మైమరపించు సౌందర్యాన్ని" గూర్చి Edgar Allan Poe యిలా రాశాడు:[10]

> క్రొత్త నిబంధన కాలంలో రోము తన అభివృద్ధి యొక్క పూర్ణ ప్రవాహంలో ఉంది. ... నగరమును చుట్టుకొనియున్న ప్రదేశములు గ్రామీణ భూసంస్థానాలు మూడు ఖండాలమీద లాభాలతో తులతూగు ... ప్రభువుల పాలనగలదైయుంది. ఏ రాజధాని నగరులోను సమమైనవి లేని వరుసలు తీరిన ప్రభుత్వ కట్టడాలతో సీజర్లు పట్టణపు నడి బొడ్డును నింపివేశారు.[11]

రోము కళలకు కేంద్రమైయుండి, లోకమంతటిలోనుండి సాహిత్య, కళా నిపుణులను ఆకర్షిస్తుండేది. "వైణికులు, గాయకులు, పిల్లనగ్రోవి ఊదువారు, బూరలు ఊదువారి శబ్దము" (22 వ.) పట్టణమంతట వినబడుతుండేది. నిపుణులైన శిల్పుల కళతో (22 వ.) నేత్రములు మిరుమిట్లుగొలిపే చిత్ర దృశ్యములు చేయబడ్డాయి. రోము దీపాలతో వెలిగింపబడినదై కార్యకలాపాలచే సందడిగా ఉండేది, నవ్వుతో నింపబడేది (22, 23 వచనాలు). సందర్శకులకు ప్రతి మూలన ఒక నూతన వింత ఉండేది.

దురదృష్టకరంగా, రోము సౌందర్యంగానే కాదు; చెడ్డగా కూడ ఉండేది. "దాని పాపములు ఆకాశము[12] నంటుచున్నవి"[13] అని 5వ వచనం అంటుంది. సంవత్సరాలకు పూర్వం జనులు ఆకాశమంటునంతగా ఒక గోపురాన్ని కట్టబూనారు (ఆదికాండము 11). బాబెలు నివాసులు ఇటుకలతో దేన్ని చేయజాలకపోయారో, దాన్ని మహా బబులోను నివాసులు తమ పాపముతో సాధించారు.

రోములో నివసిస్తున్న క్రైస్తవులకు పౌలు వ్రాసినప్పుడు, తన దినాల్లో ఉండిన పాపపు సమాజం యొక్క దైవ ప్రేరేపిత వర్ణనను యిచ్చాడు – రోము యొక్క నడిపింపును కొద్దో గొప్పో వెంటాడిన సమాజమిది:

> ఈ హేతువుచేత వారు తమ హృదయముల దురాశలను అనుసరించి, తమ శరీరములను పరస్పరము అవమానపరచుకొనునట్లు దేవుడు వారిని అపవిత్రతకు అప్పగించెను. అట్టివారు దేవుని సత్యమును అసత్యమునకు మార్చి, సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును పూజించి సేవించిరి. యుగములవరకు ఆయన స్తోత్రార్హుడైయున్నాడు, ఆమేన్.
>
> అందువలన దేవుడు తుచ్ఛమైన అభిలాషలకు వారిని అప్పగించెను. వారి స్త్రీలు సయితము స్వాభావికమైన ధర్మమును విడిచి స్వాభావిక విరుద్ధమైన ధర్మమును అనుసరించిరి. అటువలె పురుషులు కూడ స్త్రీయొక్క స్వాభావికమైన ధర్మమును విడిచి, పురుషులతో పురుషులు అవాచ్యమైనదిచేయుచు, తమ తప్పిదమునకు తగిన ప్రతిఫలమును పొందుచు ఒకరియెడల ఒకరు కామతప్తులైరి.

> మరియు వారు తమ మనస్సులో దేవునికి చోటియ్యనొల్లకపోయిరి గనుక చేయరాని కార్యములు చేయుటకు దేవుడు భ్రష్ట మనస్సుకు వారినప్పగించెను. అట్టివారు సమస్తమైన దుర్నీతిచేతను, దుష్టత్వముచేతను, లోభముచేతను, ఈర్ష్యచేతను నిండుకొని, మత్సరము నరహత్య కలహము కపటము వైరమనువాటితో నిండినవారై కొండెగాండ్రును అపవాదకులును, దేవద్వేషులును, హింసకులును, అహంకారులును, బింకములాడు వారును, చెడ్డవాటిని కల్పించువారును తలిదండ్రుల కవిధేయులును, అవివేకులును మాట తప్పువారును అనురాగ రహితులును, నిర్దయులునైరి. ఇట్టి కార్యములను అభ్యసించువారు మరణమునకు తగినవారు అను దేవుని న్యాయవిధిని వారు బాగుగా ఎరిగియుండియు, వాటిని చేయుచున్నారు. ఇది మాత్రమే గాక వాటిని అభ్యసించు వారితో సంతోషముగా సమ్మతించుచున్నారు (రోమా 1:24-32).

Thomas Fuller యిలా అన్నాడు, "పాపములో పడిపోవువాడు నరుడు, దానిపట్ల దుఃఖపడువాడు పరిశుద్ధుడు," అయితే "అందులో అతిశయించువాడు అపవాది."[14] రోము పాపం చేయడం మాత్రమే కాదు, అది దానియందు అతిశయిస్తుంది. ప్రకటన 17నుండి 19 అధ్యాయములవరకు, దాని దిగజారిన స్థితిని, నీతిలేని స్థితిని తేటగా చిత్రిస్తున్నాయి. అయితే William Barclay ఏమన్నాడంటే, "రోమీయులు తమకు తామే గీచుకున్న కొన్ని చిత్రాలతో పోల్చితే, రోమును గూర్చిన యోహాను చిత్రం నిజంగా తగ్గించబడినదై ఉంది."[15]

"నీతి జనములు ఘనతకెక్కుటకు కారణము పాపము ప్రజలకు అవమానము తెచ్చును" అని సొలొమోను అన్నాడు (సామెతలు 14:34). దాని "సుందర భూషణము" "వాడిపోవుచున్న పుష్పమువంటిదని" రోము నేర్చుకొంటుంది (యెషయా 28:1; KJV). మరియు "దౌష్ట్యము విత్తువాడు కీడును కోయును" (సామెతలు 22:8; NIV), జ్ఞాని మాటలను మనం సరిపరచుకొంటే, "అందము మోసకరము, సౌందర్యము వ్యర్థము, యెహోవాయందు *భయభక్తులు కలిగిన (వారు)* స్త్రీ కొనియాడబడును" (సామెతలు 31:30 చూడు).

## శక్తిగలదే గాని, సన్మార్గమునుండి మరలినది
## (18:3, 9, 11-17, 23)

వ్యాప్తిజెందిన రోము యొక్క ప్రభావం 17, 18, మరియు 19 అధ్యాయాలన్నిటి గుండా కన్పిస్తుంది: అది భూజనములను ఏలింది (17:1, 15); అధికారము అంతస్థుగలవారి నేమి అందరిని అది శాసించింది (17:18). రోము యొక్క సభా మందిరంలో చేయబడిన నిర్ణయాలు సామ్రాజ్యమందలి ప్రతి మూలలో చెలామణి అయ్యాయి. పట్టణం కూడ లోకం యొక్క వర్తకాన్ని డామినేట్ చేసింది (18:11-17). "రోము యొక్క ఓడరేవైన ఓస్టియాలో, చతురస్రమైన పెద్ద స్థలం ఉండేది, అక్కడ వర్తకుల కంపెనీలు ... వాటి ఆఫీసులు ఉండేయి, సామ్రాజ్యమంతటిలో యిది అతి పెద్ద అధికార కేంద్రాలలో ఒకటిగా ఉండేది."[16]

మంచికొరకు రోము ఎంత శక్తివంతంగా ఉండేదో! ఏదియెలాగున్నా, జనములను

పైకి లేవనెత్తడానికి బదులు, వాటిని క్రిందికి లాగింది. దేవదూత యిలా అన్నాడు, "సమస్తమైన జనములు మహోద్రేకముతో కూడిన దాని వ్యభిచార మద్యమును త్రాగి పడిపోయిరి" (18:3ఎ). మరల, "దానితో వ్యభిచారముచేసి సుఖభోగములను" రాజులు అనుభవించినట్టు 9వ వచనం అంటుంది. "Immorality" అని తర్జుమా చేయబడిన గ్రీకు మాటకు అక్షరార్థం "జారత్వం." ఇందులో భౌతికమైన, ఆత్మసంబంధమైన జారత్వం చేర్చబడియుంది, ప్రత్యేకంగా, చక్రవర్తి ఆరాధనకు సంబంధించినది తన జారత్వంతో లోకమంతటిని అది చెరిపివేసింది. (19:2 చూడు.)

రోము తన "మాయ మంత్రములచేత" జనములను మోసగించినట్టు 23వ వచనం అంటుంది. "మాయ మంత్రమంటే" అబద్ధ ప్రవక్తలచే[17] చేయబడిన మోసపు నకలు అద్భుతములైయుండవచ్చు. భూనివాసులపై తన "మంత్ర జాలమును" విసరియుండవచ్చు: "భద్రత యొక్క తప్పుడు భావంలో అది సమస్త జనములను పడవేసింది."[18] "చిట్ట చివరి భద్రత ఐశ్వర్యంలోను, విలాసంలోను ఉన్నందున దేవుని విడిచిపెట్టవచ్చుననే ఆలోచనకు వచ్చేలా అది జనులను చెరిచింది."[19] "దాని తప్పుడు ప్రమాణాలను పదార్థ సంబంధమైన ఆరాధనను అంగీకరించునట్లుగా" అది జనములను మంత్ర ముగ్దులనుగా చేసింది.[20]

మంచి స్థానంలో చెరుపైన ప్రభావం కలిగియుండడంలో రోము మొదటిది కాదు, చివరిది కాదు. ప్రతి పట్టణం – ప్రతి పౌరుడు సహాయపడే లేక హాని కలిగించే ప్రభావం కలిగియుంటుంది – కలిగియుంటాడు. మేలైన ప్రభావాన్ని నొక్కి చెప్పడానికి గాను ప్రభువైన యేసు వెలుగును, ఉప్పునైయున్నారనే ఉదాహరణలను ఉపయోగించారు (మత్తయి 5:13–16). వ్యతిరేకమైన ప్రభావాన్ని నొక్కి చెప్పడానికి పౌలు పులిపిండిని వినియోగించాడు (1 కొరింథీయులకు 5:6; గలతీయులకు 5:9); Elihu Burritt యిలా అన్నాడు, "మానవ సంతోషం యొక్క పూర్తి మొత్తం హెచ్చు గాకుండ లేక తగ్గకుండ ఈ లోకానికి వచ్చిన నరుడు ఎవడును లేడు."[21]

నీకు ప్రభావముందని నీవు ఆలోచింపకపోవచ్చు, కాని అది నీకుంది. "బహు సున్నితమైన వెంట్రుక సయితం తన ఛాయను విసరగలదు." జ్ఞానులైనవారు తమ పలుకుబడిని పైకి లేవనెత్తుటకే గాని, క్రిందికి కూలద్రోయుటకు వినియోగింపరు.

## కీర్తి గడించినదే, కాని గర్విష్టి (18:7)

"రోడ్లన్నీ రోముకు నడిపిస్తాయి" అనే పూర్వికుల సామెత ఒకటుంది. "గోల్డెన్ మైల్ పోష్టు" యొక్క శిథిలాల వద్ద నేను నిలిచాను – ప్రాచీన రోమా సభా మందిరపు కేంద్రంలో. ఈ మైలు రాయి మీద ఈ కేంద్ర పట్టణానికి సామ్రాజ్యం యొక్క సైనిక శిబిరాలు ఎంతెంత దూరంలో ఉన్నాయో అవి వ్రాయబడియున్నాయి. కోట్లకొలది మంది చేరుకోవాలని కోరుకునే గమ్య స్థానంగా రోము ఉండింది.

దురదృష్టవశాత్తు, రోము యొక్క కీర్తి దాన్ని గర్వంతో నింపింది. 7వ వచనం యిలా అంది, " 'నేను రాణినిగా కూర్చుండుదానను, నేను విధవరాలను[22] కాను,

దుఃఖము[23] చూడనే చూడనని' తన మనస్సులో అనుకొనెను ..." దాని తత్వమేమంటే, "నేను ఏలుబడి చేస్తునే ఉంటాను. నేను ఎన్నటికి చావను, నా పిల్లలు ఎన్నడు చావరు." ఫ్లేవియన్ రాజవంశము యొక్క మోటో "శాశ్వత పట్టణం" అనే భావన అంగీకరించ బడింది; నాణేలమీద వ్రాయబడింది, శిలా శాసనాల మీద చేర్చబడ్డాయి.

రోము సమస్య దాని సౌందర్యంలో, శక్తిగలిగియుండడంలో, కీర్త గడించడంలో లేదు, కాని తన బహుమానాలకు మూలం దేవుడు అని అది గుర్తించకపోవడంలోనే ఉంది. తనకు తానే స్వయం సమృద్ధిగలదైనట్టు తలంచుతుంది. దాని లోపం "కేవలం గర్వం కాదు, కాని గాఢమైన కొదువ అనే భావనచే వెంటాడని వ్యయము చేయబడని స్వంత మూలాధారాల మీద ప్రశ్నింపబడని విశ్వాసమేనని" G. B. Caird గుర్తించాడు.[24]

రోము విషయంలో ఏది నిజమో, అనేకమంది వ్యక్తుల విషయములోను అదే నిజం. నేను ఆస్ట్రేలియాలో ఉంటున్నప్పుడు, దేవుడు లేకుండ బ్రదుకగలమనుకునే అనేకులను నేను కలిసికొన్నాను. "మాకు సూర్యుడు, నురుగు, సామాజిక భద్రత ఉంది; మాకు దేవునితో అవసరమేమి?" అనే స్వభావాన్ని కొందరు కలిగియున్నట్టు కన్పిస్తారు. ఆలాటి తత్వం ఆస్ట్రేలియాలోనే కాదు, లోకంలో ఎక్కువ మందిలో కన్పిస్తుంటుంది. ప్రతి చెడ్డదానికి దేవుని నిందించేవారు, కాని ప్రతి మేలైనదానికి తమకే ఘనత ఆరోపించుకునేవారు.

జ్ఞాని యిలా అన్నాడు, "నాశనమునకు ముందు గర్వము నడుచును. పడిపోవుటకు ముందు అహంకారమైన మనస్సు నడచును" (సామెతలు 16:18; KJV). ఆ సత్యము రోమా పట్టణముచే తేటగా ప్రదర్శింపబడెను. 1నుండి 8 వచనాల ప్రకారం, రోము కూలిపోడానికి కారణం దాని అహంకారమే. తన "అహంకారమునుండి ఆకాశమునంటు నంతగా" వందలకొలది పాపాలు పెరిగిపోయాయి. వాటిని దేవుడు "జ్ఞాపకం చేసికో నున్నాడు." తాను "శాశ్వతమైయున్నట్టు" రోము తలంచింది; దానికి వ్యత్యాసంగా తన్ను కనుగొననైయుండింది.

Percy B. Shelley అనే కవి వాతావరణంచే చెరుపబడిన పెద్ద శిలను గూర్చి యిలా రాశాడు: "మొండెములేని రెండు పెద్దవైన రాతి కాళ్లు ఎడారిలో పడియున్నాయి." కాళ్లకు "సమీపంలోని యిసుకలో సగం మునిగియున్న" తల "కోపపు చూపును ముడుతలు పడిన పెదవులతోను, తిరస్కారపు పలుకును ఉత్సాహములేని రూపుతోను పడియుంది."

> మరియు దాని స్తంభం యొక్క పీఠము మీద ఈ మాటలు కన్పిస్తాయి: "నా పేరు Ozymandias, రాజులకు రాజు; నా పనులవైపు చూడు, శక్తిగలవాడా, నిరాశ చేసి కొన్నవాడా."

Shelley యిలా తీర్మానించాడు,

> దీనికి తోడు యింకేమీ నిలువదు. బ్రహ్మాండమైన నాశనానికి ప్రక్క హద్దులు లేకుండ స్పష్టంగా ఒంటరిగాను బహు దూరంగా చదునుగానున్న యిసుకలో.[25]

కవిచే వర్ణింపబడిన, విసర్జించబడిన బ్రహ్మాండమైన దానిని గూర్చి ఆలోచన చేయి. అప్పుడు ప్రకటన 18:2, 22, 23లో విడిచిపెట్టబడిన పట్టణమువైపు చూడు. గర్వమునకు

వచ్చే పర్యవసానాలను నేర్చుకో. పాత నిబంధన యిలా బోధిస్తుంది, "ఎవని గర్వము వానిని తగ్గించును వినయమనస్కుడు ఘనతనొందును" (సామెతలు 29:23). క్రొత్త నిబంధన యిలా అంటుంది, "తన్నుతాను హెచ్చించుకొను ప్రతివాడును తగ్గింపబడును; తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడునని చెప్పెను" (లూకా 14:11). దేవునియెదుట దీన మనస్కులమై జీవించడానికి ప్రతి ఒక్కరం నేర్చుకుందాం (మీకా 6:8).

## వృద్ధి చెందినదే, కాని సూత్రాలన్నిటిని విసర్జించినది (18:3, 7, 9, 12-14)

రోము కూలిపోడానికి ఒక కారణం గర్వం. తిరిగి 7వ వచనం చదివి యింకొక కారణాన్ని గుర్తించు:[26] "అది తన్నుతాను ఎంతగా గొప్ప చేసికొని సుఖ భోగములను అనుభవించెనో ..."[27] NASBలోని నా ప్రతిలో మార్జిన్ నోటు "sensuously" మీద "లేక, luxuriously" అని ఉంది. 3వ వచనంలో కూడ అదే ప్రాథమికమైన పదం కన్పిస్తుంది. "దాని సుఖభోగములవలన" [సుఖభోగమనేది] దాని ధనం – మరియు 9వ వచనంలో, "భూరాజులు దానితో వ్యభిచరించి [సుఖభోగములను]" అనుభవించినట్టు చెప్పబడింది.

క్రొత్త నిబంధనలో "sensuality" మరియు "sensuously" అనే పదాలు యిక్కడే కన్పిస్తాయి. ఈ మాటల్లో "సుఖ భోగములు మరియు విలాసాలతో అహంకారము, నీతిలేని కార్యాలు బలీయంగా జరుగుతాయి" అని I. T. Beckwith అన్నాడు.[28] గ్రీకు మూల పదం, "యితరులకు లేకుండగా, సుఖ భోగాల్లో గర్వంతో జీవించడం. అంటే, జీవితంలో ఆస్తులను సంపాదించుకోడం, సుఖ భోగాలను అనుభవించడం ప్రాముఖ్యంగా ఎంచి, యితరుల అవసరతలను అలక్ష్యం చేయడమును" వివరిస్తుంది.[29]

అనేకులకు రోములో "సుఖ భోగములయందు జీవించడమే" అనే వర్ణనకు యిది సరిపోయింది.

> మొదటి శతాబ్దంలో, లోకము తన ఐశ్వర్యాన్ని రోము యొక్క ఒడిలో కుమ్మరిస్తుంది. ... "దీర్ఘమైన శాంతి, సముద్రముల కాపుదల, వర్తకపు స్వాతంత్ర్యము, బ్రిటిష్ కాలువనుండి గంగానదివరకు ప్రతి దేశంలోను వింతైన వస్తువులకును, రుచిగల భోజ్యములకును రోము [వర్తక కేంద్రమైయుంది]."[30]

భూగోళమంతటిలోనుండి రోము యొక్క ఓడ రేవుకు దిగుమతి అయ్యే సరకుల మాదిరులు 12, 13 వచనాలలో యివ్వబడ్డాయి:

> ... బంగారు వెండి రత్నములు ముత్యములు సన్నపు నారబట్టలు ఊదారంగుబట్టలు పట్టుబట్టలు రక్తవర్ణపుబట్టలు మొదలైన సరకులను, ప్రతివిధమైన దబ్బ్రమానును ప్రతివిధమైన దంతపు వస్తువులను, మిక్కిలి విలువగల కఱ్ఱ యిత్తడి యినుము చలువరాళ్లు మొదలైనవాటితో చేయబడిన ప్రతివిధమైన వస్తువులను, దాల్చినిచెక్క

ఓమము ధూపద్రవ్యములు అత్తరు సాంబ్రాణి ద్రాక్షారసము నూనె మెత్తనిపిండి గోధుమలు పశువులు గొఱ్ఱెలు మొదలగువాటిని, గుఱ్ఱములను రథములను ...[31]

ఉత్తర ఆఫ్రికానుండి బంగారు, దంతము, ప్రశస్తమైన కొయ్య, సుగంధ ద్రవ్యాలు, గోధుమలు వచ్చాయి; ప్రశస్తమైన రాళ్లు, ముత్యాలు ఇండియానుండి వచ్చేవి; పట్టు, మసాల దినుసులు చైనానుండి; కంచు కొరింథునుండి; ఇనుము నల్ల సముద్రము స్పెయిన్‌నుండియు; ధూపము, సాంబ్రాణి అరేబియానుండి; బంక మాదియానుండి; గుఱ్ఱములు అర్మేనియానుండి; రథములు గాల్‌నుండి వచ్చాయి. ఏ సరకులు వచ్చాయనే దానికంటె పేర్కొనబడిన వస్తువులు సుఖ భోగాలకు సంబంధించినవే.

నూతనమైన దానికొరకును, వ్యత్యాసమైన దానికొరకును రోముకు తీరని ఆకలి ఉండేది. "మిగుల భోగముగల బహు శ్రేష్ఠమైనవాటితో" పాటు యింపైన పండ్లను[32] 14వ వచనం సూచిస్తుంది. "మిక్కిలి భోగము గల" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం పరదేశములనుండి వచ్చిన భోజనములను సూచింపవచ్చు.[33] "బహు శ్రేష్ఠమైన" అని తర్జుమా చేయబడినది ఆడంబరమైన వస్త్రాలను ఆభరణాలను సూచించవచ్చు.[34]

రోము యొక్క దుబారా ఖర్చుని గూర్చిన కథలు నమ్మశక్యము కానివి:

నీరో విందులలో ఒకదానియందు ఐగుప్తునుండి తేబడిన గులాబీలే రమారమి లక్ష డాలర్ల ఖరీదు అయ్యాయి. రుచికరమైన భోజనాలకు విట్టేలియస్‌కు ఎంత గాఢమైన కోర్కె ఉండేదంటే నెమళ్ల మెదడు, నైటింగ్‌గేల్ నాలుకలు యిష్టపడేవాడట. ఒక సంవత్సరం కంటె తక్కువైన అతని ఏలుబడి కాలంలో ఎక్కువగా భోజనానికే ఇరవై కోట్ల డాలర్లు వెచ్చించాడట. ఒక రోమీయుడు, అపరిమితమైన భాగ్యాన్ని అమితంగా వ్యయం చేసి, – దాదాపు మూడు లక్షల డాలర్లు మిగిలితే – ఆ బిచ్చము మీద బ్రతుకలేక ఆత్మహత్య చేసికొన్నాడట. టాల్ముడ్‌లో యిది వ్రాయబడింది, "పది కుంచముల ధనం లోకంలోనికి వచ్చింది: రోము తొమ్మిదింటిని పొందగా, (మిగిలిన) లోకమంతా ఒకటి (పొందింది)."[35]

ధనాశ, విలాసము అనేవి "ప్రతి గొప్ప స్థితిని ఎప్పుడైనా నాశనం చేసిన చీడలు"[36] అని ప్రాచీన రచయితయైన Livy పిలిచాడు. "దేవునికంటె సుఖానుభవమును ఎక్కువగా ప్రేమించువారు" అని పౌలు కొందరిని వర్ణించాడు (2 తిమోతి 3:4). ఈ యిద్దరు రచయితలకు రోమా పౌరులు మనస్సులో ఉండి ఉంటారు.

దుబారా మరియు వ్యర్థమైన రోము ఖర్చుకు మనలో ఎవ్వరును ఎన్నడూ సమీపించలేక పోవచ్చు; కాని మనకు మనం యథార్థవంతులుగా ఉన్నట్టయితే, దేవుడు మనపై కుమ్మరించిన దీవెనలపట్ల కొన్నిసార్లు మంచి గృహనిర్వాహకులుగా లేమని అంగీకరించక తప్పదు. వ్యర్థపరచుటను గూర్చి బైబిలు ఉపదేశిస్తుంది (లూకా 15:13);[37] అయిదు వేలమందికి భోజనం పెట్టిన తరువాత మిగిలినవాటిని సమకూర్పించారు (మత్తయి 14:20).

మన చేతుల్లో దేవుడు పెట్టినవాటన్నిటి విషయములో ఉంచవలసిన జాగ్రత్తను గూర్చి తన యజమానుని సొత్తును అమిత వ్యయం చేసి లెక్క అప్పగించ పిలువబడిన గృహనిర్వాహకుని ఉపమానమును ఆలోచించు (లూకా 16:1). ప్రభువు యిట్లనెను,

> కాబట్టి మీరు అన్యాయపు సిరి విషయములో నమ్మకముగా ఉండనియెడల సత్యమైన ధనమును ఎవరు మీ వశము చేయును? మీరు పరులసొమ్ము విషయములో నమ్మకముగా ఉండనియెడల మీ సొంతమైనది మీకు ఎవడిచ్చును? ఏ సేవకుడును ఇద్దరు యజమానులను సేవింపలేడు; వాడు ఒకని ద్వేషించి ఒకని ప్రేమించును, లేక ఒకని అనుసరించి ఒకని తృణీకరించును; మీరు దేవునిని సిరిని సేవింపలేరు (లూకా 16:11–13).

మత్తయి 16:26 కూడ తగినదే: "ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొంటే అతనికేమి ప్రయోజనము? ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగానేమి యియ్యగలడు?"

## ప్రసిద్ధి చెందినదే, కాని కనికరము లేనిది (18:11, 13, 17)

18వ అధ్యాయంగుండా వెళ్లే చర్చనీయాంశం స్వార్థం. రోము యొక్క సమస్య లూకా 16:19–31లోని ధనవంతుని ఉదాహరణచే గాని, లేక "–ప్రాణమా, అనేక సంవత్సరములకు, విస్తారమైన ఆస్తి నీకు సమకూర్చబడియున్నది; సుఖించుము, తినుము, త్రాగుము, సంతోషించుమని చెప్పుకొందుననుకొనిన" లూకా 12:16–21లోని వెర్రి ధనవంతునివలెనున్నది (19 వ.). ఇద్దరును తమ్మును గూర్చియే ఆలోచించారు గాని యితరులను గూర్చి కాదు – రోము విషయంలో అది నిజమే.

మాదిరిచే, స్వార్థంగా ఉండమని రోము యితరులకు బోధించింది. అది కూలిపోయినప్పుడు, అది కూలిపోయినందుకు వారు అక్కర చూపలేదు గాని, దాని పతనము వారి సౌభాగ్యాన్ని ఎలా దెబ్బతీసిందో దాని గూర్చి వారు అక్కర చూపారు (11, 17 వచనాలు చూడు).

12, 13 వచనాల్లో కన్పించే దిగుమతుల జాబితాలోని కడపటి వస్తువులలో రోము యొక్క చల్లని స్వార్థపరత్వం కన్పిస్తుంది (గతంలో నేను విడిచిపెట్టిన వస్తువులవి). "గుఱ్ఱములు, రథములు శరీరములు దాసులను మనుష్యుల జీవితాలతో జాబితా ముగిస్తుంది."[38] రోమా సామ్రాజ్యంలో మనుష్యులు చౌకగా ఉన్నారు.

> రోము జనాభాలో మూడవ వంతు బానిసలుగా చేయబడినవారైనట్టు అంచనా వేయబడింది;[39] సామ్రాజ్యం యొక్క బానిసలుగా మార్కెట్టులో ఒక్క రోజులో 10,000 మంది మనుష్యులు వేలం వేయబడడం అసాధారణం కాదు. సామ్రాజ్యమంతటిలో 6 కోట్లకు మించిన బానిసలుండవచ్చు, వారు మేజా కుర్చీలవంటి గృహోపకరణములుగా ఉపయోగింపబడుతూ, దుర్వినియోగం చేయబడుతూ, కొనబడుతూ, అమ్మబడుతూ ఉంటారు.[40]

"దాసులు మనుష్యుల జీవితాలు" అనేదానికి అక్షరార్థమైన తర్జుమా "శరీరములు మనుష్యుల జీవితాలు అని."[41] బానిసల సొంతగాళ్లు ప్రజలను, వారి శరీర ప్రాణములకును సొంతగారైయున్నట్టు ఇది సూచించవచ్చు. "ధనవంతుల బారీ గృహాల్లో" "మానవ జీవిత త్యాగము సిబ్బందిగా చేర్చబడ్డారు, వేశ్యా గృహాలను నింపారు, వినోద నాటక శాల

యొక్క క్రూరమైన ఉల్లాసాలకు పరిచారకులయ్యారు." వీరిని "మానవ జంతువులని" ఏహ్యమైన పదాలకు అర్థం – Henry Swete రాశాడు.[42]

నేటి లోకంలో రోముకు కౌంటర్‌పార్ట్ ఉందా? మానవ జీవితానికి గౌరవం చూపనివారు యింకా ఉన్నారా? ధన సంపాదనే అక్కరగా గలవారు యింకా ఉన్నారా? వారి జీవిత విధానం యితరుల మీద ఏలాటి ప్రభావాన్ని కనుపరచుతుందో ఆలోచించనివారు యింకను ఉన్నారా? "బలహీనులను కొల్లగొట్టి, డ్రగ్స్‌తో డీల్ చేసేవారు, ప్రోనోగ్రఫీ రవాణా చేసేవారు మిలియన్లు గడిస్తున్నారు."[43] కొనసాగే యుద్ధాల కొరకు ఆయుధాలను తయారు చేసేవారు, వేలాదిమంది మృతికి దోహదపడేవారు, వేశ్యావృత్తి, జూదం, జాబితాలో చేర్చదగిన ఆయా కీడు చేసే వ్యాపారాలుంటాయి వీటిలో భాగ్యవంతులయ్యేవారున్నారు.[44]

ఏదియెలాగున్నా, మన పాఠాన్ని ఆరంభం వద్దకు తేవలసిన అవసరముంది. ఇతరులను గూర్చి గాక, మనలను గూర్చి మనమే ఆలోచించిన దోషులమైయున్నామా? ఆ ప్రశ్న అడిగేది బదులు చెప్పడానికి. "స్వార్థపరులుగా" ఉండకుండ ఉండడానికి మనం జరిగించే గొప్ప పోరాటాల్లో ఒకదాన్ని చేస్తాం (2 తిమోతి 3:2). "స్వార్థము ఏహ్యమైన దుర్గుణం ఎవడును యితరులలో దాన్ని క్షమించడు, తనయందు అది లేకుండ ఎవడును లేడు" అని Henry Ward Beecher అన్నాడు.[45]

ఫిలిప్పీయులకు 2:3, 4లో పౌలు చిట్టచివరి సవాలును తెలిపాడు: "కక్షచేతనైనను వృథాతిశయముచేతనైనను ఏమియు చేయక, వినయమైన మనస్సుగలవారై యొకనినొకడు తనకంటె యోగ్యుడని యెంచుచు మీలో ప్రతివాడును తన సొంత కార్యములను మాత్రమే గాక యితరుల కార్యములను చూడవలెను." స్వార్థం లేని ప్రేమకు పరిపూర్ణమైన మాదిరిగా అతడు ప్రభువైన యేసును చూపాడు (5–8 వచనాలు).

యోహాను యిలా రాశాడు, "ఈ లోకపు జీవనోపాధిగలవాడైయుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు, అతనియెడల ఎంతమాత్రమును కనికరము చూపనివానియందు దేవుని ప్రేమ యేలాగు నిలుచును?" (1 యోహాను 3:17). రోము అవసరతలో ఉన్నవారిని అలక్ష్యం చేసింది. ప్రభువైన యేసును వెంబడించేవారిగా మనం అలా తెగింపకుందము.

## విశేషాధికారం కలిగియు, హింసిస్తుంది (18:24)

రోము యొక్క పాపముల గోపురానికి మూతవేసిన రాయి క్రైస్తవులను హింసించడం. అది స్వయంగా చేసింది, తన సామ్రాజ్యంలో ఉన్నవారు ఆలాగే చేయునట్లు మనుష్యులను పురికొల్పుతోంది. అధ్యాయం చివరిలో, రోము నాశనం చేయబడవచ్చునని దేవదూత వివరించాడు. "ఎందుకంటె … ప్రవక్తలయొక్కయు, పరిశుద్ధులయొక్కయు,[46] భూమిమీద వధింపబడినవారందరి యొక్కయు రక్తము ఆ పట్టణములో కనబడెను" (23బి, 24 వచనాలు).[47]

సందర్భంలో, "భూమిమీద వధింపబడినవారు" హతసాక్షులైన దేవుని ప్రజలందరిని

సూచిస్తుంది.[48] ప్రతి ఒక్కరు అక్షరార్థంగా రోములోనే చంపబడలేదు; Robert Mounce సూచించినట్లు, "అది లోకమంతటిని ఏలుబడి చేసే రాణి గనుక భూమిమీద వధింపబడిన వారికి రోము దోషము విస్తరించుతుంది. ఎక్కడైనా ప్రాణం బలిచేయబడితే, బాధ్యత తన ద్వారం దగ్గర నిలుస్తుంది."[49]

నేలలోనుండి హేబెలు రక్తము మొర్రపెట్టినట్టు (ఆదికాండము 4:10), హతసాక్షుల రక్తము న్యాయ నిరూపణకు మొర్రపెట్టింది (ప్రకటన 6:9, 10 చూడు). న్యాయం తీర్చబడుతుంది. త్రాచులో తూయబడుతుంది.

## ముగింపు

మన గత పాఠంలో, రోము చేసినట్టే దేవుడు దానిని చెల్లించునట్లు త్రాసు బ్యాలన్సులో ఉంచబడుతుంది (18:6, 7); అయితే ప్రస్తుతానికి, రోము త్రాసులో తూచగా ఎందుకు "తక్కువగా కనబడిందో నేను నొక్కి చెప్పగోరుతున్నాను." మన లేఖన భాగం కనీసం ఆరు కారణాలను తెలిపింది: అది సౌందర్యవతియే గాని, దాని పాపములు ఆకాశమును అంటాయి. అది శక్తిగలదియే గాని గర్విష్ఠి. అది ధనికమైనదే గాని నమ్మశక్యం కానంతగా వ్యర్థపరచినది. అది విజయవంతమైనదే, కాని యితరుల కొరకు అక్కర లేనిది. చివరిది ("దోషాన్ని" తన మీదికి తిప్పడానికి ఒక్కటే చాలునది) అది పరిశుద్ధులను చంపినది.

నన్ను అపార్థం చేసికొనవద్దు. దీన్ని మరల చెప్పనిమ్ము సౌందర్యంగాను, శక్తివంతంగాను, కీర్తి గడించడంలోను, ధనం కలిగియుండడంలోను, విజయం సాధించడంలోను తప్పు ఏదీ లేదు సుమీ – మన దీవెనలు దేవుని యొద్దనుండి వస్తాయని నమ్మినంత కాలం, ఆయనను మహిమపరచడానికిని యితరులను దీవించడానికిని అవి వాడినంత కాలం. బహు తరచుగా అలా జరుగదు. "ధనవంతులగుటకు అపేక్షించువారు శోధనలోను, ఉరిలోను, అవివేకయుక్తములును హానికరములునైన అనేక దురాశలలోను పడుదురు. అట్టివి మనుష్యులను నష్టములోను నాశనములోను ముంచివేయును" అని పౌలు చెప్పాడు (1 తిమోతి 6:9). జీవితంలో సౌందర్యంగాను, శక్తిగాను, కీర్తిగాను, విజయవంతంగాను ఉండ ప్రాకులాడేవారిని గూర్చియు చెప్పవచ్చు.

తరువాత పాఠంలో, 4వ వచనంలోని గద్దింపును నొక్కి చెప్పుదాం: "–నా ప్రజలారా, మీరు దాని పాపములలో పాలివారుకాకుండునట్లు ... దానిని విడిచి రండి." ప్రస్తుత పాఠానికి సంబంధించి ఈ వర్తింపును చేద్దాం: బబులోను ప్రమాదాలను అంగీకరించకు. బబులోను/ రోము అనేది మనలను ఆకర్షింప జూస్తున్న లోకానికి ప్రతిగా ఉంది. దాని విలువల విధానాన్ని మనం అనుసరింపకుండేలా జాగ్రత్త పడదాం. పౌలు దీన్ని యిలా అంటున్నాడు: "మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి" (రోమా 12:2).

"మనం త్రాసులో తూచబడి తక్కువగా కనబడకుండునట్లు" ప్రభువు చెంతకు పరుగిడి ఆయనను గట్టిగా పట్టుకొందాం.[5]

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

ఇంగ్లీషులో వాడినట్టు తెలుగులో పదాలు కుదరకపోవచ్చు. గనుక సంగ్రహంలో ఉపయోగించినట్టు సాధారణ పదాలు వాడితే చాలు. ముఖ్యాంశాలలో (ఆంగ్లంలో) "Ps," అంటే అందులోని తొలి పదాలు "P"తో ప్రారంభించాయి. ఈ పద్ధతి నీకు యిష్టం లేకపోతే "అందం – మోసం" "విజయం – స్వార్థం" "ధనం – వ్యర్థం" అనేవాటిని ఉపయోగించవచ్చు.

కోరుకున్నట్టయితే, అధ్యాయం 18 ఒకే పాఠంలో కవర్ చేయవచ్చు. ఇందులోని "దేవుడు దీపాలను ఆర్పినప్పుడు" అనే తరువాత పాఠం చూడు. అందులోని సంక్షిప్త వర్ణనను ఉపయోగించు. ఈ పాఠంలోని నోట్సును "నా ప్రజలారా, మీరు దానిలోనుండి వెలుపలికి రండి" అనే పాఠం కూడ చూడు.

---

సూచనలు

[1]ఈలాటి విందులు దినాలు వారాలు గడుస్తూ అల్లరితో త్రాగి తుళ్లుతూ ఉంటాయి. "త్రాగుబోతుల ఉన్మత్త" తాండవము కాకుండపోదు. [2]దానియేలు 5:4 భాషలో యిది గుప్తమైయుంది: యెరూషలేములోని దేవాలయం నాశనం చేయబడినందున, ఇశ్రాయేలీయుల దేవుడు వారి దేవతలకన్న తక్కువైయున్నట్టు వారు నమ్మియుండవచ్చు. [3]"మెనె" అనేది హెబ్రీ క్రియావాచకంనుండి వచ్చింది అంటే, "లెక్కించుట." [4]"టెకెల్" అనేది హెబ్రీ క్రియావాచకంనుండి వచ్చియుండవచ్చు. అర్థం "తూచుట." [5]"ఉఫార్సిన్" అనేదానికి ద్వంద్వ అర్థముంది. "విభాగించు" అని అర్థమిచ్చునట్టి హెబ్రీ క్రియావాచకంనుండి వచ్చియుండవచ్చు. హెబ్రీలో దానికి సంబంధించిన రూపం *peres* (28 వ. చూడు). "Persians" అనే మాటవలె ఉంది (మరల 28 వ. చూడు). [6]"బబులోను నిన్ను చెరప ప్రయత్నించినప్పుడు" అని ప్రకటన, 4వ పుస్తకంలో కన్పించే పాఠాన్ని చూడు. [7]Daniel Russell, *Preaching the Apocalypse* (New York: Abingdon Press, 1935), 206. [8]18వ అధ్యాయంలో యివ్వబడిన వివరాలు రోముకు పరిపూర్ణంగా సరిపోతాయి – "మహా బబులోను" అనేది యోహాను దినాల్లో రోమా పట్టణాన్నే. [9]ప్రాచీన ప్రపంచాలలో ముత్యాలు ప్రత్యేకమైన విలువకట్టబడేయి (21:21 చూడు). [10]Edgar Allan Poe, "To Helen" (1831), st. 2. Quoted in John Bartlett, *Bartlett's Familiar Quotations*, 16th ed., ed. Justin Kaplan (Boston: Little, Brown, and Co., 1992), 451.

[11]E. A. Judge, "Rome," *Baker Encyclopedia of Bible Places*, consulting ed. John J. Bimson (Grans Rapids, Mich.: Baker Books, 1995), 268. [12]"Piled up" అనేది "glued together" అని అర్థమిచ్చునట్టి గ్రీకు పదంనుండి తర్జుమా చేయబడింది. [13]అధ్యాయం 18 ఎక్కువగా పాత నిబంధన కొటేషన్స్ సేకరణగా ఉంది, ప్రత్యేకించి, బబులోను, తూరువంటివాటిని నాశనానికి సంబంధించిన ప్రకటనలనుండి ఉదాహరణకు, ఈ వాక్యం యిర్మీయా 51:9ను సూచిస్తుంది. (ఎజ్రా 9:6 చూడు.) కొన్ని వాక్య భాగాలు యిందులోను తరువాత పాఠంలోను ప్రస్తావించాను. ఈ అధ్యాయంలోని విశేషమైన సంగతిని తరువాత పాఠంలో చూద్దాం. [14]Thomas Fuller, "The Holy State and the Profane State" (1642). Quoted in Lewis Copeland, ed., *Popular Quotations for All Uses*, rev. ed. (Garden City, N.Y.: Doubleday & Co., 1961), 414. [15]William Barclay, *The Revelation of John*, vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1976), 145. "బబులోను నిన్ను చెరప ప్రయత్నించినప్పుడు" ప్రకటన 4వ పుస్తకంలో కన్పించే రోమా చరిత్రకారులనుండి కొన్ని ఉదాహరణలను, కొటేషన్లను చూడు. [16]G. B. Caird, *A Commentary on the Revelation of St. John the Divine* (London: Adam & Charles Black, 1966), 226. Paul's ship docked at the port of Puteoli. ఐగుప్తునుండి, తూర్పునుండి వచ్చే ప్రయాణికులకు పుటెయోలి ప్రధానమైన ఓడరేవు. … టైబర్ నది నోటిలో ఓస్టియా ఉంది. సరకులకు యిది రోము ప్రాథమిక ఓడరేవు. [17]ప్రకటన 4వ పుస్తకంలో కన్పించే

"మహా మోసగాడు" అనే పాఠాన్ని చూడు. [18]Caird, 231. [19]George Eldon Ladd, *A Commentary on the Revelation of John* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1972), 238-43. [20]Homer Hailey, *Revelation: An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1979), 372. నీవు నివసించే సమాజానికి నీవు దీన్ని వర్తింపజేయవచ్చు. భౌతికవాదం ఆ సమాజంలో నివసించేవారిమీద ఏలాటి ప్రభావం చూపిందో. అనేకమంది U.S. వ్యాఖ్యానకర్తలు దీన్ని అమెరికాకు వర్తింపజేస్తారు.

[21]Quoted in Copeland, 243. [22]"బైబిలు రచయితల లోకంలో విధవరాలు పేదరికానికిని నిస్సహాయ స్థితికిని బహు ఉత్తమమైన మాదిరిగా ఉంటుంది" (G. R. Beasley-Murray, *The Book of Revelation*, The New Century Bible Commentary Series [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1974], 266). [23]7వ వచనాన్ని యెషయా 47:7, 8తో పోల్చు. [24]Caird, 223. [25]Percy B. Shelley, "Ozymandias" (1817). Quoted in Bartlett, 406. [26]నీవు నివసించే చోటును బట్టి పాఠంలో ఈ భాగం వేరైన వర్తింపు కలిగి యుంటుంది. ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో, అనేకులు విలాసాల్లో ఉంటే, కొందరు పేదరికంలో ఉంటారు. పరిస్థితులు ఏలాటివైనా, బోగేచ్ఛలు వ్యర్థ ఖర్చులు తప్పే. ఇతరులను వ్రేలుపెట్టి చూపకుండ, ఉన్నవారికి వ్యక్తిగతమైన వర్తింపు చేయి. ఎంత ఉంది ఏదిలేదు అనేవి ఎలాగున్నా, యితరుల అవసరతలను మనం పట్టించుకోవాలి. [27]KJVలో "lived deliciously" అని ఉపయోగింపబడింది. [28]I. T. Beckwith, *The Apocalypse of John*, 713. Quoted in Robert Mounce, *The Book of Revelation*, The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 324. [29]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary*, vol. 2 (Wheaton, Ill.: Victor Books, 1989), 615. [30]Barclay, 155.

[31]పేర్కొనబడిన వస్తువులను గూర్చి ఎక్కువగా రాయవచ్చు (అసలు గ్రీకు పదాలు వాటి అర్థం) ఉదాహరణకు, "citron wood" చాలా విశేషమైన దిగుబడి చేసికొనే కొయ్య … "రథములు" బహు ధనవంతులకొరకు నిర్మింపబడిన రథములు. పరిశుద్ధాత్మ చెప్పదలచుకున్న సందేశం తెలుగు పదాలు చాలినంత తేటగా చెప్పుతున్నాయి. [32]"Fruits" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం క్రొత్త నిబంధనలో ఈ ఒక్కసారే కన్పిస్తుంది; సీజన్‌లోని ఔన్నత్య దశలో పరిపక్వమై రసమునిచ్చు పండ్లను సూచిస్తుంది. [33]"Sensuous" లేదా "luxurious" అని అధ్యాయంలో యితర చోట్ల తర్జుమా చేసినదానికి యిది వేరైన పదం. గ్రీకు పదం అక్షరార్థంగా "the fatty things," కాని ఆయా తర్జుమాల్లో ఆయా రకాలుగా చేయబడ్డాయి. [34]"That which shines" అనే ఈ గ్రీకు పదం అంటుంది. [35]Mounce, 329. రోము యొక్క భోగేచ్ఛలు, విలాసములను గూర్చి Barclay, 154–64లో చూడు. [36]Livy (Titus Livius; 59 B.C.-A.D. 17), "History." Quoted in Copeland, 293. [37]సామెతలు 18:9ని కూడ చూడు KJVలో ("waster" అనే మాట "నాశనం చేయువాడు" అనే అర్థం యిచ్చినా, NASB చూడు). నీవు ఉండే చోట వర్తింపజేయి. "Wastefulness" అనేది ఒకని సమాజం మీద, పెంపకం మీద ఆధారపడియుంటుంది. ఒకనికి "waste"గా నున్నది మరియొకనికి "waste"గా ఉండకపోవచ్చు (మత్తయి 26:8 చూడు). సాధారణంగా బైబిలును విశ్వసించేవారందరు, "wastefulness" (వేస్టు చేయడం) తప్పని అంగీకరిస్తారు. [38]"క్రొత్త నిబంధనలో బానిసత్వం మీద పలికిన ఈ మాట బహు కఠినమైనదని" Martin Franzmann పిలిచాడు. "ఇంత ఖరీదైన ప్రదర్శన క్రింద (అడుగున) యింత క్రూరత్వం గుర్తు వేస్తుంది" (*The Revelation to John* [St. Louis: Concordia Publishing House, 1976], 122). [39]కొందరైతే రోములోనున్న జనాభాకు సగం మందిగా అంచనా వేస్తారు. [40]Wiersbe, 615.

[41]"Souls" అనేదానికి కొన్నిసార్లు గ్రీకు పదం "ప్రాణాలు" అనే అర్థమిస్తుంది. బానిసల మార్కెట్టును *somatemporas* అని పిలుస్తారు. "The place where souls are sold" ("మనుష్యులను అమ్మే చోటు"). [42]Henry B. Swete, *The Apocalypse of St. John* (Cambridge: MacMillan Co., 1908; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., n.d.), 235. [43]Philip E. Hughes, *The Book of the Revelation: A Commentary* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1990), 189. [44]జాబితాను నిన్ను పూర్తి చేయనిస్తాను. నీవు నివసించే సమాజానికి నీవు దీన్ని వర్తింపజేయి. U.S.లో సారాయి, పొగాకు అభిలాషలను Jim McGuiggan చేర్చుతాడు, నేను అదే చేస్తాను. [45]Quoted in Herbert V. Prochnow, *A Dictionary of Wit, Wisdom, & Satire* (New York: Popular Library, 1964), 242. [46]"ప్రవక్తలు," "పరిశుద్ధులు" అనేవారు వ్యత్యాసమైన రెండు గుంపులవారు కారు; "పరిశుద్ధులు" (క్రైస్తవులనేవారిలో)

సాధారణమైన క్లాస్ "ప్రవక్తలు" అనేది ప్రత్యేకమైన క్లాస్. ఈ పదాలకు ఏకంగా హతసాక్షులుగా చేయబడిన క్రైస్తవులు. [47]23బి, 24 వచనాలను యెహెజ్కేలు 24:6, 7లతో పోల్చు. [48]"భూమిమీద వధింపబడినవారనగానే" రోము యొక్క సైనిక పోరాటంలో చచ్చినవారని అర్థం (వారు క్రైస్తవులు గాని, కాకపోని). ఇది తగినదైయుండగా యిక్కడ వాక్యం దేవుని ప్రజలు వధింపబడడాన్ని నొక్కి చెప్పింది. [49]Mounce, 335. యెరూషలేమును గూర్చి ప్రభువైన యేసు మత్తయి 23:35లో ఈలాటి ప్రతిపాదనను చేశారు. [50]ఈ పాఠం ప్రసంగంగా వాడినట్టయితే, నీ శ్రోతలు క్రైస్తవులయ్యేదానికి ప్రోత్సహించాలి. లేదా, ప్రభువునొద్దకు తిరిగి రమ్మని చెప్పాలి, అపనమ్మకమైన క్రైస్తవులై యుంటే, క్రైస్తవులవ్వడానికి సంబంధించి యోహాను 3:16; మార్కు 16:16; అపొస్తులుల కార్యములు 2:38; గలతీయులకు 3:26, 27; పునరుద్ధరింపబడడానికి సంబంధించిన మన లేఖన భాగాల్లో అపొస్తులుల కార్యములు 8:22; యాకోబు 5:16; 1 యోహాను 1:9.

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. దానియేలు 5లో గోడమీద చే వ్రాత కథను చదువు. ప్రకటన 18లోని మహా బబులోనుకు ఆ కథ వర్తింప జేయవచ్చునని తలంచుచున్నావా? నేటి ప్రజలకు దాన్ని వర్తింపజేయవచ్చా?
2. రోమా 1:24–32లో అవుట్‌లైన్ చేయబడిన క్రొత్త నిబంధన కాలములోని పాపాలను చర్చించు. అదే పాపములు నేడును ఉన్నవా?
3. సామెతలు 14:34 యింకను సత్యమని తలస్తున్నావా? నీవు ఉండే దేశానికి అందులో సందేశముందా?
4. నీతో సహ ప్రతివారికి పలుకుబడి ఉంటుందని బైబిలు బోధిస్తుందా? మంచిగా గాని, చెడ్డగా గాని నీ మీద ప్రభావం చూపునవారి ఉదాహరణలిమ్ము.
5. గర్వానికి విరోధంగా బైబిలు హెచ్చరికలతో నిండియుంది. పాఠంలో యివ్వబడినవి గాక యింకా బైబిలు హెచ్చరికలను యివ్వగలవా?
6. గృహ నిర్వాహకత్వము అనే బైబిలు భావనను చర్చించు. వ్యర్థం చేయవద్దనే భావనను యిది ఎలా బోధిస్తుంది?
7. "వ్యర్థం చేయడం" అనే పదం వెవ్వేరు ప్రజలకు వెవ్వేరు అర్థాలు యిస్తుంది (మత్తయి 26:8 చూడు). అది నీకు ఏలాటి అర్థమిస్తుంది?
8. ప్రతి పాపమునకు హృదయం స్వార్థమని తరచుగా చెప్పబడుతుంది. స్వార్థం లేకుండుట కష్టమా?
9. బానిసత్వానికి మన పాఠం వ్యతిరేకమైన భావనను యిచ్చింది. సాధారణంగా క్రొత్త నిబంధన *ఆజ్ఞాపూర్వకంగా* కాక, *సూత్రంలో* బానిసత్వాన్ని ఖండిస్తుంది. ఇది ఎందుకైయుంటుందని నీ తలంపు? ఏ బైబిలు సూత్రం బానిసత్వం అంతరించాలని ప్రోత్సహించుతుంది?
10. తన ప్రమాణాలను అంగీకరించుమని రోము లోకాన్ని ఇన్‌ఫ్లూయిన్స్ చేస్తుందా? లోకంచే ప్రభావితం కాకుండుటకు ఎలా మనలను మనం కాపాడుకోవాలి?